## కులోన్మాదంకు మతోన్మాదంకు కారణమే ఈ మనుస్మృతి





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## ఘనంగా క్రిస్మస్ వేడుకలు





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 363 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 26 డిసెంబర్ 2025


## దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి

# వాజ్‌పేయి







**వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ**

**రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన**

**వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర...యుగపురుషుడు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**అమరావతి,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. మిగతా2లో...



## కర్నాటకలో ఘోర బస్సు

# ప్రమాదం

**టూరిస్ట్ బస్సును ఢీకొన్న కంటెయినర్ లారీ**

**మంటలు చెలరేగడంతో 17మంది బుగ్గి**

**క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స**

**రాష్ట్రపతి , ప్రధాని మోడీ సంతాపం**

**బెంగళూరు,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**కర్నాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవర గుండనహళ్లి శివారులో తెల్లవారు 3 గంటల మిగతా2లో...

## 370 రద్దుతో కాశ్మీర్‌లో

# భారత రాజ్యాంగం అమలు

**● గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు ● లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం ● జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ**



**లక్నో,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశాం అన్నారు. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలుచేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడింది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో

# క్రిస్మస్ శోభ

**● చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు ● మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక ● హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ● విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు ● పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు**



**హైదరాబాద్/విజయవాడ,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక మిగతా2లో...




## ఒడిషాలో

# భారీ ఎన్‌కౌంటర్

**మావోయిస్ట్ కీలక నేత గణేశ్ హతం**

**మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి**

## వేలకోట్లు సంపాదనలో

# ఓ ఇద్దరు మంత్రులు

**● ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు ● కొంతమంత్రి మంత్రులు భూ దందాలతో సంపాదన ● దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం ● సిఎంగా రేవంత్ భాష పద్ధతిగా లేదు ● కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**



**హైదరాబాద్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు . వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మిగతా2లో...



## విద్యార్థులకు తిండిపెట్టలేని

# స్థితిలో ప్రభుత్వం

**- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం**

**సిద్దిపేట,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ మిగతా2లో...

## ఒకప్పటి ఐటి మ్యాన్...

# నేటి ఎఐ మ్యాన్

**- చంద్రబాబుకు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు**



**అమరావతి,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒకప్పటి ఐటి మ్యాన్ నేటి ఎఐ మ్యాన్ చంద్రబాబు నాయుడు అంటూ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు కురిపించారు. ఎన్‌డిఎ కన్వీనర్‌గా చంద్రబాబు దార్శనికతను ప్రదర్శించారని అన్నారు. రాజధాని అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. మనందరీ ముఖ్య నేత అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరణకు సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొనటం ఆనందంగా ఉంది.. హిందీలో అమ్మనీ మా అంటారు కానీ మధ్యప్రదేశ్ లో మాత్రం మామా మిగతా2లో...

## పరిపాలనా దక్షత..

# ఉన్నత విలువలు

**● అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత ● 101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి**



**హైదరాబాద్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో

మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# కీలక పరిణామం

**● నిందితులందరినీ పిలిచి విచారించిన సిట్ ● పెన్‌డ్రైవ్ డేటా ఆధారంగా ప్రశ్నల వర్షం**



# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి, అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలోనే ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీల ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమీ తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరం చూశామన్నారు. కొంతమంది అబద్దాలు ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

(మొదటి పేజీ తరువాయి)

ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగి ంపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు తెలుగు రాష్ట్రాల్లోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సతీమణి భారతి, తల్లి విజయమ్మ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మెదక్ చర్చిలో ఏటా ప్రత్యేక ప్రార్థనలు జరుగతాయి. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చ్‌లలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చ్‌లలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్ఐ, సీయోను, పెంతేకొస్తు చర్చ్‌లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముడుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్‌ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

# కర్నాటకలో ఘోర బస్సు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళ్తున్న బస్సును లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. 48వ జాతీయ రహదారిపై బెంగళూరు వెళ్తున్న లారీ డివైడర్‌ను ఢీకోని అవతలివైపు ఎదురుగా వస్తున్న ప్రైవేటు స్లీపర్ కోచ్ బస్సును ఢీకోట్టింది. డీజిల్ ట్యాంక్ లీకవడంతో బస్సుకు వెంటనే మంటలంటుకున్నాయి. చూస్తుండగానే బస్సు మంటల్లో కాలిపోయింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

# ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

**భువనేశ్వర్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణెళిశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ. 1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పు÷–లలెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెళిష్ మొదటి వారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చె÷–లలెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం.హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

# 370 రద్దుతో కాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాంలోనే ఢిల్లీ మెట్రో ప్రారంభమైంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుందని అన్నారు. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవుతున్నాయని అంటూ... మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసిందని అన్నారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు. కాగా, సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో 230 కోట్ల రూ.ల ఖర్చుతో నిర్మితమైన రాష్ట్ర ప్రేరణా స్థల్ జాతీయ స్మారక సముదాయంలో అటల్ బిహారీ వాజ్‌పేయితో పాటు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల ఆదర్శాలకు అనుగుణంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంద్ బెన్ పాల్గొన్నారు.

# ఒకప్పటి ఐటి మ్యాన్.. నేటి ఎఐ మ్యాన్

(మొదటి పేజీ తరువాయి)

అంటూ రెండు సార్లు స్మరించుకుంటారని శివరాజ్ సింగ్ అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి గురించి అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆయన ప్రసంగాలు విని ఎప్పటికైనా ఈ నవ యువకుడు దేశ ప్రధాని అవుతాడని జోస్యం చెప్పారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాన్ తెలిపారు. పార్టీలు వస్తాయి పోతాయి కానీ దేశం ముఖ్యం, దేశ భక్తి ముఖ్యం అన్న నినాదం అటల్ జీ ది.. దేశ భద్రత విషయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీకి పూర్తి సహకారం వాజ్ పేయి అందించారు.. కానీ, నేను ఇందిరా మనవడు రాహుల్ గాంధీ మాత్రం భద్రత విషయంలో మోడీనీ ప్రశ్నిస్తూ ప్రత్యర్థి దేశాలకు మద్దతు ఇస్తున్నట్లుగా ఉంది.. మొదటిసారి ప్రధానిగా అవకాశం దక్కించుకున్న అటల్ జీ తన పదవినీ కాపాడుకునేందుకు రాజకీయ విలువల్ని వదలలేదని శివరాజ్ సింగ్ పేర్కొన్నారు. అయితే, రెండవ సారి ప్రధానిగా అటల్ జీ అవకాశం దక్కించుకున్న తర్వాత ఆయన చంద్రబాబుతో రాజకీయ సంబంధాలే కాకుండా ఆత్మీయ సంబంధం కలిగి ఉన్నాడని శివరాజ్ సింగ్ అన్నారు. అటల్ జీ– చంద్రబాబు భాగస్వామ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెట్టింది.. నేడు మోడీ– చంద్రబాబు నాయకత్వంలో విభజన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది అన్నారు. చంద్రబాబు ఎన్‌డిఎ కన్వీనర్ గా విజయవంతంగా కూటమినీ నడిపిన రథ సారథి అన్నారు.

# పరిపాలనా దక్షత..ఉన్నత విలువలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ గురువారంతో ముగియ నుండటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్. అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్ రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

# కులోన్మాదంకు మతోన్మాదంకు కారణమే ఈ మనుస్మృతి

**మనుస్మృతి దహన దినాన్ని మానవ హక్కుల పరిరక్షణ దినంగా పాటిద్దాం.!**

**ఆర్థిక, రాజకీయ,సాంఘిక సమానత్వం కొసం డిబిఎఫ్ ఆద్వర్యంలో మనుస్మృతి దగ్ధం**

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.**



**హన్మకొండ, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో కుల ఉన్మాదాన్ని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న మనువును, కుకటి వేళ్ళతో పెకలించి మను ధర్మ శాస్త్రాన్ని మంటల్లో వేసిన మనుస్మృతి దహన దినాన్ని మానవ హక్కుల పరి రక్షణ దినంగా పాటించాలని,ఆర్థిక, రాజకీయ, సమానత్వం లో, వనరుల్లో వాట అధికారంలో భాగస్వామ్యానికి దళిత, బహుజనుల వెనక బాటుకు కారణమైన మనువు రాసిన మనుస్మృతిని హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆద్వర్యంలో దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ భారతదేశంలో వర్ణ వ్యవస్థను సుప్రతిష్టతం చేసి,ఎన్నో అమానీయ ఆచారాలను భారతీయ సమాజం మీద రుద్దిన మనుస్మృతిని అధర్మశాస్త్రం దానిపట్ల నిరసన భావంతోనే 1927 డిసెంబరు 25 వ తేదిన నేటి ముంబాయి నగరానా బౌద్ధభిక్షుల సమక్షంలో బహిరంగంగా బాబా సాహెబ్ అంబేద్కర్ తగుల బెట్టారు. అప్పటినుంచి దళితులు, నవ్య బౌద్ధులు, అంబేద్కరైట్లు ఆ రోజును మనుస్మృతి దహన్ దివాస్ గా పాటిస్తూ అదే రొజున ప్రతి సంవత్సరం డిసెంబరు 25 న మనుస్మృతి ప్రతిని తగల బెడుతూ వస్తున్నారు. ఈ శాస్త్రం లో స్త్రీలకు సమానత్వం లేదు, అంటరానితనం, రెండు గ్లాసుల విదానం, ఆలయ ప్రవేశ నిరాకరణ ఇట్లా సమాజంలోని ప్రతి సాంఘీక సమస్యకు కారణమైన మనుధర్మ శాస్త్రం కనుక దినిని మనుషుల మస్తీష్కంల నుండి తొలగించుకొని కంప్యూటర్ యుగంలో పోటి ప్రపంచంలో రాటు దేలాలని, మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన ఈ మనువును దరి దాపుల్లోకి రానియ్యద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ హసన్ పర్తి మాజీ డైరెక్టర్, దళిత ఉద్యమ నాయకులు చుంచు విజేందర్, గ్రామ మాజీ సర్పంచ్ చుంచు రవి, డిబిఎఫ్ నాయకులు సిహెచ్ రాజేందర్, కిరణ్,సంత్, రాజు, కొమురయ్య, నిశాంత్, మహేందర్ పాల్గొన్నారు.

# శ్రీ ఆనందగిరి సుందర శాస్త్ర సన్నిధానంలో మహా పడిపూజ




**గంగాధర డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ (గంగాధర X రోడ్)లో ఆనందగిరి సుందరశాస్త సన్నిధిలో (శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 18 మెట్లకు)గురువారం సాయంత్రం 6 గంటలకు మహాపడి పూజ కార్యక్రమం గుంజి మల్లికార్జున రావు గురుస్వామి గారి శిష్యబృందం ఆధ్వర్యంలో ధర్మకర్త శ్వేత-మధుకర్ గురు స్వామి ఆశీస్సులతో స్త్రన శ్రీనివాస్ గురుస్వామి, బాస్యం శ్రీనివాస్ గురుస్వామి, చంద్రమౌళి గురు స్వామి, హరిశర్మ గురుస్వామి, గార్లచే వీరి వేద మంత్రాలతో ఈ క్రిందవున్నా దాతల సహకారంతో, అధికసంఖ్యలో అయ్యప్ప దీక్షపరులు మరియు భక్తులు కలసి భక్తిగీతాలు పడుతూ -భజనలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి:- దాతలుగుంజి మల్లికార్జున్ రావు గురుస్వామి,ఉడత శ్రీనివాస్ గురు స్వామి,కొల్లిపర పనింద్ర గురుస్వామి మరియు గోపికృష్ణ కన్య స్వామి,బాల లక్ష్మయ్య గురుస్వామి,మాల్యాద్రి గదస్వామి,కోటకొండ మహేష్ కత్తి స్వామి,పబ్బ మహేష్ కత్తి స్వామి,నలుమాచు హరికిషన్ గురుస్వామి ,చిలివేరి మనోహర్ ,చిలివేరి సతీష్ కుమార్ ,రేగూరి కరుణాకర్,బొల్లం ఆంజనేయులు ,చొక్కారపు వెంకటేశ్వర్లు,బొంగు శ్రీనివాసులు,ఉడుత నరసయ్య, వెన్నెల శ్రీహరి,గొట్టాపు సాయి బాబు,బత్తిని సుదర్శన్, వేముల రమేష్ ఇట్టి కార్యక్రమానికి దాతలుగా నిలిశారు వారికి వారి కుటుంబానికి ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండుగాక అని ప్రార్థిస్తున్నాము.

# ఎటునాగారంలో విచ్చలవిడిగా మారిన అక్రమ మద్యం వ్యాపారం





**ఆటోల ద్వారానే గ్రామగ్రామాలకు మద్యం సరఫరా**

**బెల్ట్ షాపుల అడ్డాగా మారిన పల్లెలు**

**ఎక్సైజ్ నిబంధనలు తుంగలో తొక్కుతున్న వైన్ షాప్ నిర్వాహకుల**

**ఽఅధిక ధరలతో ప్రజల దోపిడీ యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం**

**ములుగు జిల్లా,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎటునాగారం మండలం పరిధిలో అక్రమ మద్యం వ్యాపారం రోజురోజుకు విస్తరిస్తూ ఆందోళనకర స్థాయికి చేరుకుంది. ఎటునాగారం మండల కేంద్రం నుంచి రాజపేట, మంగపేట, కమలాపూర్, నర్సింగర్, మల్లూరు తదితర గ్రామాలకు ఆటోల ద్వారా భారీ ఎత్తున మద్యం తరలిస్తూ బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.ఆటోలే అక్రమ మద్యం వాహనాలువైన్ షాపు యజమానులు నియమించుకున్న సిబ్బంది ఆటోలలో మద్యం బాటిళ్లు తరలిస్తూ గ్రామాల్లోని చెట్టు షాపులు, బెల్ట్ షాపుల వద్ద నేరుగా దించుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూరగాయలు, సరుకులు తరలించే విధంగానే మద్యం కూడా తరలించడం చట్ట విరుద్ధమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎక్సైజ్ నిబంధనలకు తూట్లుప్రభుత్వ ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం విక్రయాలు కేవలం లైసెన్స్ పొందిన వైన్ షాపుల్లోనే జరగాలి. కానీ మండలంలో ఈ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి, వైన్ షాపుల నుంచే మద్యం బయటకు తీసుకెల్లి గ్రామాల్లో అక్రమంగా విక్రయిస్తున్నారని తెలుస్తోంది. దీనివల్ల ఎక్సైజ్ శాఖ ఆదేశాలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎమ్మార్పీకి మించి ధరలువైట్ షాపుల్లో ఎమ్మార్పీ ధరలకు మాత్రమే మద్యం విక్రయించాల్సి ఉండగా,క్వార్టర్‌పై రూ.20 నుంచి రూ.30 వరకు అదనంగా,ఫుల్ బాటిల్‌పై రూ.30 నుంచి రూ.50 వరకు అధికంగావసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అడిగితే దురుసుగా ప్రవర్తిస్తూ, తాగాలంటే తాగు లేదంటే వెళ్లిపో అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని బాధితులు వాపోతున్నా రు. ఈ దోపిడీకి అధికారులు ఎందుకు అడ్డుకట్ట వేయడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.యువత చెడు బాటలోగ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తూ యువత చెడు అలవాట్లకు బానిసవుతున్నారని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం మత్తులో గొడవలు, కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు పెరుగుతున్నా యని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు తెలిసీ తెలియనట్టేనా? మండలంలో ఇంత బహిరంగంగా అక్రమ మద్యం రవాణా, అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కూరగాయలు అమ్మిన తరహాలోనే మద్యం కూడా గ్రామాలకు చేరుతున్నా, అధికారులు మౌనం పాటించడం అనుమానాలకు తావిస్తోంది. ఇది అధికారులకు తెలిసీ జరుగుతోందా? లేక పట్టించుకోకుండా వదిలేస్తున్నారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.లక్షలాది రూపాయల అక్రమ వ్యాపారంప్రతి రోజు లక్షలాది రూపాయల విలువైన మద్యం అక్రమంగా అమ్ముడవుతున్నా, ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులకు వైన్ షాపుల నుంచే మద్యం సరఫరా అవుతుండటం చట్ట విరుద్ధమని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.అధికారుల స్పందనఈ విషయమై సంబంధిత ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా,"వైన్ షాపుల నుంచి ఆటోల ద్వారా మద్యం తరలిస్తున్న విషయం మా దృష్టికి ఇప్పటివరకు రాలేదు. తక్షణమే విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన షాపులపై కఠిన చర్యలు తీసుకుంటాం"అని వారు తెలిపారు.ప్రజల డిమాండ్‌మండల ప్రజలు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్న అంశాలు ఇవే:బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలిఅక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలిఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలినిబంధనలు ఉల్లంఘించిన వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలిఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కమ్యూనిస్టు పార్టీ శత వసంత ఉత్సవాల సభను విజయవంతం చేయండి

**● భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**



**హన్మకొండ, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో వీరోచిత విప్లవాల చరిత్ర కలిగి అసమాన త్యాగాలు చేసి నిర్బంధాల ను జైళ్ల ను రాజా ద్రోహ కేసులను ఎదుర్కొని భారత కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకి ప్రజాస్వామిక ఆర్థిక రాజకీయ సాంఘిక హక్కుల్ని సాధించి పెట్టిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర అని నేదునూరి జ్యోతి తెలిపారు. హసన్ పర్తి మండలం మడి పెల్లి, జయగిరి, అనంతసాగర్ గ్రామాలలో గురువారం సిపిఐ శత వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్ర జెండాలను ఎగురవేసి అనంతరం నేదునూరి జ్యోతి మాట్లాడుతూ జనవరి 18, 2026 ఖమ్మం లో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభను అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. దేశ నలుమూలల నుండి 5 లక్షల మంది 45 దేశాల నుండి కమ్యూనిస్టు నాయకులు లౌకిక వామ పక్ష పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాజ్యాంగం సంక్షోభం ఎదుర్కొంటుందని ప్రశ్నిస్తే విమర్శిస్తే దేశ ద్రోహంగా నేరంగా కేంద్ర పాసిస్ట్ పాలకులు అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్రను నెమరు వేసుకుంటూ భవిష్యత్తు పోరాటాల రూపకల్పనకు స్ఫూర్తి దాయకంగా 18న జరిగే బహిరంగ సభ నిలువ నుందని తెలిపారు. బికేఎం యు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, జయగిరి గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం చంద్రమౌళి, మడిపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జక్కుల అశోక్, సాంబరాజు, అనంతసాగర్ కార్యదర్శి గిన్నారపు రాజు సీనియర్ సిపిఐ నాయకులు నాంపల్లి లక్ష్మయ్య నేదునూరి రామచందర్ దుస్సా వెంకటేశ్వర్లు ముద్రబోయిన రాజు, పూరి రాము, బుర్ర వెంకటేష్ గౌడ్ ప్రవీణ్ కుమార్ వెంకటేష్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చర్చిలో టాయిలెట్‌ల నిర్మాణం: కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు



**హన్మకొండ, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ పరిధిలోని 55 వ డివిజన్ కోమటిపల్లి లో పరిశుద్ధ మరియమ్మ దేవాలయంలో డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు తన తల్లి దండ్రుల జ్ఞాపకార్థం సుమారు రెండు లక్షల రూపాయల సొంత ఖర్చులతో టాయిలెట్స్ (వాష్ రూమ్స్) నిర్మించారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై డి.ఎస్.పి శంకర్ తో వాటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కోమటిపల్లి వాసులు, క్రైస్తవులు, చర్చి సంబంధీకులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో చర్చి ఫాథర్, పి. ప్రకాష్ సంఘ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీలకు రూ.కోటి కేటాయించాలి

**తెలుగుదేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్రంలో కొలువుదీరిన గ్రామ పంచాయతీల నూతన పాలక వర్గాలకు గ్రామంలో పారిశుధ్యంతో పాటుగా కనీస మౌలిక వసతులు కల్పించడానికి ప్రతి గ్రామానికి ఒక కోటి రూపాయల చొప్పున మంజూరు చేయాలని తెలుగుదేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల చుట్టూ ఉన్న గ్రామ పంచాయతీలను కలిపి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ లు ఏర్పాటుచేసి ఆ గ్రామ పంచాయతీలకు రావలసిన అన్ని రకాల పన్నులను ఆయా అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ లకు మళ్ళించారు. దీని మూలంగా ఖమ్మం చుట్టు పక్కల గ్రామ పంచాయతీలు ఆదాయాన్ని కోల్పోయాయన్నారు. గ్రామ పంచాయతీలు నిధులు లేకపోతే అక్కడ పాలక వర్గాలు ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. ఒక పక్క గ్రామ సర్పంచులు, ఎంపీపీలు, ఎమ్మెల్యే లు, ఎంపీలు ఉండగా ఇంకా అర్బన్ డెవలప్ మెంట్ కమిటీలు ఎందుకని ప్రశ్నించారు. సుడా అధికార పార్టీ వ్యక్తిను నామినేట్ చేసి రాజకీయ నిరుద్యోగులుతో నింపే ఈ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**వరంగల్ , డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈరోజు వరంగల్ మహా నగర పాలక సంస్థ 17 వ డివిజన్ పరిది గాడేపల్లి స్థానిక చర్చిలో క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని కేకును కట్ చేసిన స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు ఉద్యమ నేత భారత రాష్ట్ర సమితి డివిజన్ అధ్యక్షులు కత్తెరపల్లి దామోదర్ అనంతరం మాట్లాడుతూ మానవాళికి ప్రేమ శాంతి, క్షమ పెంపొందించుకోవాలని మార్గాన్ని చూపించిన మహెూన్నతమైన వ్యక్తి యేసు క్రీస్తు అని దామోదర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పసునూరి సూరయ్య, భాస్కర్, స్వామి సాంబయ్య, వెంకట్ నర్సయ్య,జనుపాల హరీష్, సాయి చందు మరియు మహిళా నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## గంగాధర: NH-563 మీద జరుగుతున్న ప్రమాదాల నివారణకు గంగాధర SI వంశీకృష్ణ చర్యలు








**గంగాధర డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజున కరీంనగర్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు మండలంలోని NH-563 ప్రధాన రహదారిపై ప్రస్తుతం సంభవిస్తున్న ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రమాదాల నివారణకు గాను గంగాధర SI వంశీకృష్ణ చర్యలు చేపట్టడం జరిగింది.మండలంలోని కొండన్నపల్లి గ్రామానికి అనుకోని ఉన్న కరీంనగర్ నుండి జగిత్యాలకి వెళ్లే జాతీయ రహదారి గుండా రోడ్డు ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు,మొక్కల వలన రోడ్డు మీద వెళ్లే వాహనదారులకు ఎదురుగా వస్తున్నా వాహనాలు కనిపించక ,రోడ్డు చిన్నగా కావడం వలన ప్రక్క నుండి వెళ్ళడానికి వీలు లేక ప్రమాదాలు అవుతున్నాయని గ్రహించి రోడ్డు పక్కన పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలు మరియు ఇతర అడ్డంకులను ట్రాక్టర్ల సహాయంతో చదును చెయ్యడం జరిగింది. ఈ చర్యల వల్ల వాహనదారుల దృష్టి సరిగా నిలుపబడటం, అనవసర విఘటనలు తగ్గడం, మరియు ప్రమాదాల రేటు తగ్గడానికి మార్గం ఏర్పడుతుంది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**గంగాధర డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంవెంకటయపల్లి లో ఈరోజు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పెంతేకొస్త్ సంఘం లో పాస్టర్ సురేష్ ఆధ్వర్యం లో ఘనంగా జరిగిన వేడుకల్లో గ్రామ సర్పంచ్(గంకిడి సంధ్య - రామచంద్రారెడ్డి) ఉపసర్పంచ్ (మహమ్మద్ ఆసిఫ్),వార్డు సభ్యులు సంఘస్తులు పాల్గొన్నారు.

## అర్చక చైతన్య యాత్రను జయప్రదం చేయండి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు(26/12/2025) కరీంనగర్ జిల్లా తిమ్మాపురం మండలంలోని మహాత్మా నగర లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో జరుగనున్న అర్చక చైతన్య యాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తిరునగరి వెంకటాద్రిస్వామి అర్చకులను కోరారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో అర్చకులుగా సేవలందిస్తున్న ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుంచి జనవరి 6 వరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో అర్చక చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా నేడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతీ ధూప దీప నైవేద్య అర్చకుడు ఈ చైతన్య యాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తాపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ముందు గా ఉమ్మడి జిల్లా అర్చకసోదరులతో సమావేశం నిర్వహించిన అనంతరం కరీంనగర్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయం వరకు యాత్ర నిర్వహించి ఆమెకు వినతి పత్రం అందజేయనున్నట్లు వివరించారు.

## ఢిల్లీ టూర్‌లో మానకొండూరు జడ్పీ విద్యార్థులు...

- ఆయా విద్యార్థులందరికీ భోజన,వసతి,రవాణా సౌకర్యం కల్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...
- తొలిరోజు ఇండియా గేట్, ఎర్రకోట,అక్షర ధామ్ ను సందర్శించిన విద్యార్థులు...







**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్25(పిసిడబ్ల్యు న్యూస్):** నాలుగు రోజుల ఢిల్లీ,మథుర,ఆగ్రా పర్యటనలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరులోని పీఎంశ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు ఈరోజు ఢిల్లీకి చేరుకున్నారు. వీరందరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన అధికారిక నివాసంలో భోజన, వసతి సౌకర్యం కల్పించారు. ప్రత్యేకంగా రవాణ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. తొలిరోజు ఆయా విద్యార్థులంతా ఢిల్లీలోని ఇండియా గేట్, నేషనల్ పోలీస్ మెమోరియల్, ఎర్రకోట, రాజ్ ఘాట్, బిర్లా మందిర్, అక్షర్ ధామ్ ఆలయం, నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్ మరియు సెంట్రల్ సెక్రటేరియట్లను సందర్శించారు. రేపు(శుక్రవారం) భారత పార్లమెంట్, ప్రధానమంత్రుల సంగ్రహాలయం (పీఎం సంగ్రహాలయ)ను సందర్శించనున్నారు. అనంతరం హుమాయున్ సమాధి, సఫ్దర్‌జంగ్ సమాధి, పురానా ఖిల్లా, కుతుబ్ మినార్ వంటి ప్రముఖ చారిత్రక కట్టడాలను వీక్షించి భారతదేశ చరిత్ర, శిల్పకళపై అవగాహన పెంచుకోనున్నారు. ఎల్లుండి (డిసెంబర్ 27న) మథుర లోని శ్రీ కృష్ణ జన్మస్థలాన్ని సందర్శించి అనంతరం ఆగ్రాలో పర్యటిస్తారు. అదే రోజు సాయంత్రం దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా జమ్మికుంటకు తిరుగు ప్రయాణం అవుతారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థులకు జాతీయ స్థాయి సంస్థలు, చారిత్రక కట్టడాలు, భారతదేశ సాంస్కృతిక వారసత్వంపై విలువైన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మానకొండూరు స్కూల్ అధ్యాపకులు ఈ టూర్ ను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆయా విద్యార్థులు ఢిల్లీ చేరుకున్నప్పటి నుండి వివిధ ప్రాంతాల సందర్శన పూర్తయ్యే వరకు వారికి అవసరమైన భోజన, వసతి, రవాణా సౌకర్యాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కల్పిస్తున్నారు.

## మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు






**ములుగు జిల్లా, డిసెంబర్25(పిసిడబ్ల్యు న్యూస్):**ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందిన లక్ష్మి పార్థివ దేహానికి ములుగు జిల్లా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందరరేగా ఆయన మ ృతురాలి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు.మ ృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, లక్ష్మి మరణం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆమె కన్నుమూయడం కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఈ సంఘటన తమను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మి కుటుంబానికి మాత్రమే కాకుండా గ్రామానికి కూడా ఒక ఆత్మీయమైన వ్యక్తిగా గుర్తుండిపోతారని అన్నారు.శోకతప్త హ ృదయాలతో ఉన్న కుటుంబ సభ్యులను లక్ష్మణ్ బాబు ఓదార్చారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, ఏ అవసరం వచ్చినా పార్టీ పరంగా మరియు వ్యక్తిగతంగా తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి సమయంలో కుటుంబానికి మానసిక స్థైర్యం ఎంతో అవసరమని పేర్కొంటూ, దేవుడు వారికి ఈ బాధను తట్టుకునే శక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మ ృతురాలికి తమ తమ నివాళులను అర్పిస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గ్రామమంతా విషాద వాతావరణం నెలకొనగా, లక్ష్మణ్ బాబు హాజరు కుటుంబానికి కొంత ధైర్యాన్ని ఇచ్చిందని పలువురు పేర్కొన్నారు.లక్ష్మణ్ బాబు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టసమయాల్లో ముందుండి సహాయం చేయడం తమ నాయకత్వానికి నిదర్శనమని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ప్రజల బాధలను తమ బాధలుగా భావించే నాయకుడిగా ఆయనకు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉందని వారు తెలిపారు.మ ృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని లక్ష్మణ్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా మానవీయ విలువలు, సామాజిక బాధ్యతలు రాజకీయాలకు అతీతమని మరోసారి స్పష్టమయ్యిందని స్థానికులు పేర్కొన్నారు.

## సామాజిక సామరస్యానికి క్రిస్మస్ పండుగ ప్రతీక

- ప్రేమ, కరుణతో సమాజ సేవకు పునరంకితం కావాలి.
- బిజెపి జాతీయ నాయకులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సామాజిక సామరస్యానికి క్రిస్మస్ పండుగ ప్రతీక అని బిజెపి జాతీయ నాయకులు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని కరుణగిరి చర్చిలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పొంగులేటి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ప్రజలతో కలిసి పండుగను జరుపుకున్నారు. చర్చి ఫాదర్ జాన్సన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి క్రిస్మస్ బహుమతులను పంపిణీ చేశారు. చిన్నారులు, స్థానిక భక్తులతో కలిసి పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పొంగులేటి సుధాకర్ రెడ్డి స్థానిక ప్రజలతో ముచ్చటించి, వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, శాంతి, త్యాగం వంటి విలువలు సమాజానికి ఎంతో ఆవశ్యకమని అన్నారు. క్రిస్మస్ వంటి పండుగలు సామాజిక బంధాలను బలపరుస్తాయని, మత సామరస్యానికి తోడ్పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చిన్నారులు, కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి పండుగలను జరుపుకోవడం వల్ల ఐకమత్యం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ సందడిని పంచుకున్నారు. చిన్నారులకు బహుమతుల పంపిణీ కార్యక్రమం పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండెడ్ ఐటమ్స్ @ యువరాజ్ జెంట్స్ షోరూమ్

**షోరూంను ప్రారంభించిన కార్పొరేటర్ కమర్తపు, కాటంనేని దంపతులు**






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బ్రాండెడ్ ఐటమ్స్ కు కేరాఫ్ అడ్రస్ యువరాజ్ జెంట్స్ షోరూమ్ అని కార్పొరేటర్ కమర్తపు మురళి, కాటంనేని దంపతులు అన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్ నందు గురువారం మంచి బ్రాండెడ్ ఐటమ్స్ ఉండే యువరాజ్ జెంట్స్ షోరూమ్ ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని కార్పొరేటర్ కమర్తపు మురళి, కాటంనేని దంపతులు అన్నారు. షోరూంలో రైమాండ్, లినెన్ క్లబ్, అరవింద్, సియారామ్స్, రాంరాజ్, రూబీ వంటి బ్రాండెడ్ ఐటమ్స్ దొరుకుతాయని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల ఫాబ్రిక్స్ పై అప్ టు 20శాతం ఆఫర్ ఉంటుందని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమర్తపు సరిత, 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి, కాటంనేని వీరభద్రం, కాటంనేని వనశ్రీ, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ బహదూర్ యార్ జంగ్ వర్ధంతి వేడుకలకు హాజరైన గులాం అహ్మద్..



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐఎంఐఎం వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాయిదే-ఈ-మిల్లత్ నవాబ్ బహదూర్ యార్ జంగ్ 82వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయం దారుస్సలాంలో నిర్వహించిన ఖురాన్ ఖానీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. ముస్లింల రాజకీయ అభివృద్ధి కోసం నవాబ్ బహద్దూర్ యార్ జంగ్ ఆనాడు గ్రహించి ఎంఐఎం పార్టీని స్థాపించారని చెప్పారు. ఆనాడు ఉన్నత లక్ష్యంతో స్థాపించిన ఎంఐఎం పార్టీ నేడు ఇంతింతై వటుడింతై బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ వైసీల నాయకత్వంలో దేశవ్యాప్తంగా విస్తరించిందని పేర్కొన్నారు. పీడిత తాడిత వర్గాల కోసం దళితులు ముస్లింల అభ్యున్నతి కోసం ఎంఐఎం పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఎంఐఎం పార్టీ బలోపేతం అయిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగరవేసేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందన్నారు.



# అటల్ జీ ఆశయాల బాటలో నవ భారతం









**భారత రాజకీయాలలో అజాతశత్రువు అటల్**

**కార్యకర్తలే పార్టీకి ప్రాణం.. అటల్ స్ఫూర్తితో ప్రజాక్షేత్రంలోకి వెళ్లండి**

**భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి ,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నడుం బిగించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్చార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా నగరంలోని ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన భారీ కార్యకర్తల సమావేశంతో పాటు, జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అటల్ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, ఆయన చేసిన ప్రసంగం కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక పార్టీకి సంబంధించిన నాయకుడు మాత్రమే కాదని, ప్రపంచ దేశాల ముందు భారతదేశం తల ఎత్తుకునేలా చేసిన యుగపురుషుడని కొనియాడారు. 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా అగ్రరాజ్యాల ఆంక్షలను ధిక్కరించి భారతదేశాన్ని అణుశక్తి సంపన్న దేశంగా మార్చిన ధీశాలి అటల్ జీ అని ఆయన గుర్తుచేశారు. ఒక పక్క పొరుగు దేశాలతో శాంతిని కోరుతూనే, మరోపక్క కార్గిల్ యుద్ధంలో శత్రువుల వెన్ను విరిచిన అపర చాణక్యుడు వాజ్‌పేయి అని ఆయన అభివర్ణించారు. దేశ ప్రగతికి దిక్సూచిగా నిలిచిన స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా విప్లవాన్ని తెచ్చిన ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి పథకాలు అటల్ జీ దార్శనికతకు నిదర్శనాలని ఆయన ఉద్ఘాటించారు. వాజ్‌పేయి పునాది వేసిన 'అంత్యోదయ' సిద్ధాంతమే నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మార్గదర్శకంగా నిలుస్తోందని పొంగులేటి పేర్కొన్నారు. పేదలకు కూడు, గూడు, విద్య, వైద్యం అందాలన్న అటల్ జీ కలలను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన వివరించారు. సిద్ధాంతాల కోసం రాజీ పడని రాజనీతిజ్ఞుడు, పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన అజాతశత్రువు వాజ్‌పేయి అని, ఆయన నడక, నడత ప్రతి రాజకీయ నాయకుడికి పాఠ్యపుస్తకమని ప్రశంసించారు. విపక్ష నాయకులు సైతం ఆయన ప్రసంగాలను మౌనంగా వినేవారని, అంతటి గొప్ప వక్తృత్వ చాతుర్యం ఆయన సొంతమని పొంగులేటి గుర్తుచేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేస్తూ, కార్యకర్తలు అటల్ జీ స్ఫూర్తితో ప్రతి గడపకూ పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న శక్తులపై పోరాడాలని, రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో బీజేపీ జెండా రెపరెపలాడడమే అటల్ జీకి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నల్గొండ జిల్లా ఇన్చార్జి, మాజీ జిల్లా అధ్యక్షులు ఉదయ ప్రతాప్, అటల్ బీహార్ వాజ్పేయి రాష్ట్ర సమన్వయ కన్వీనర్ జి.విద్యాసాగర్, సుబ్బారావు, నంబూరు రామలింగేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరావు, అటల్ బీహార్ వాజ్పేయి శతజ ఉత్సవ సమితి అధ్యక్షులు దిద్దుకూరు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, వీరెల్లి రాజేష్, సరస్వతి, రజినీ రెడ్డి, అనిత, అల్లిక అంజయ్య, జ్వాల, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న సుడా చైర్మన్







**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నగరంలోని పలు చర్చిలు సందర్శించారు. ముందుగా సిఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకలలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి పాస్టర్ కు తినిపించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి యేసు క్రీస్తు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. క్రిష్టియన్ ల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం నగరంలోని పలు చర్చిలు సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాజపేయి స్మరణలో పరుగులు తీసిన ఖమ్మం

**ఘనంగా అటల్ జీ శతజయంతి వేడుకలు**

**ఖమ్మంలో ఉత్సాహంగా సాగిన 2కే రన్**

**దేశాభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు వాజపేయి**






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన ధ్రువతార, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి (శతజయంతి) ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఖమ్మం నగరం ఘనంగా నివాళులర్పించింది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలో భారీ 2కే రన్ ర్యాలీని నిర్వహించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడి ఆశయాలను స్మరిస్తూ, యువతలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో సాగిన ఈ కార్యక్రమం నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. అటల్ బీహార్ వాజ్పేయి శతజ ఉత్సవ సమితి అధ్యక్షులు దిద్దుకూరు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా ప్రారంభమైన ఈ 2కే రన్ ర్యాలీ ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉదయాన్నే స్టేడియం వద్దకు చేరుకున్న వందలాది మంది యువకులు, విద్యార్థులు, రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. వాజపేయి చిత్రపటాలతో, జాతీయ జెండాలతో అలంకరించిన ఈ ర్యాలీని ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ రన్ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ జిల్లా పరిషత్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నల్గొండ జిల్లా ఇన్చార్జి, మాజీ జిల్లా అధ్యక్షులు ఉదయ ప్రతాప్ తదితరులు వాజ్పేయి సేవలను గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజపేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఆయన ఒక గొప్ప కవి, దార్శనికుడు, దేశ భక్తుడని కొనియాడారు. ర్యాలీ సాగినంత పొడవునా "అటల్ జీ అమర్ రహే" అనే నినాదాలతో ఖమ్మం వీధులు మారుమోగాయి. యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వాజపేయి చూపిన క్రమశిక్షణ, దేశభక్తి, నిబద్ధతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, అదే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటల్ బీహార్ వాజ్పేయి రాష్ట్ర సమన్వయ కన్వీనర్ జి.విద్యాసాగర్, సుబ్బారావు,నంబూరు రామలింగేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరావు, వీరెల్లి రాజేష్, సరస్వతి, రజినీ రెడ్డి, అనిత, అల్లిక అంజయ్య, జ్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పాయికి ఘన నివాళులు...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారి వాజ్ పాయి గారి 101 వ జయంతి సందర్భంగా గురువారం రామక్రిష్ణకాలనీ లో జయంతి కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ప్రధానిగా ఉన్న సమయంలో నే వాజ్ పాయి చేసిన సేవలను కొనియాడారు. మండలం లోని రాం హన్మాన్ నగర్ లో సర్పంచ్ పిస్క సౌజన్య-కిషోర్ ల ఆధ్వర్యంలో, పోరండ్ల లో వార్డు సభ్యులు నాంపెల్లి సత్తయ్య, చుక్కయ్య, మొగిలిపాలెం లో బీజేపీ నాయకులు ఎర్రోజు లక్ష్మణ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, కొండపాక ప్రభాకర్, వేల్పుల ఓదయ్య, బూత్ అధ్యక్షులు కోతి రాజు, సిద్ద శ్రీనివాస్,మాచర్ల స్వామి, సిద్ద చిరంజీవి,పెందోట అనంతచారి,గంగు తిరుపతి,విజేందర్,సది, శ్రీనివాస్,రాఘవరెడ్డి, అంజి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా...

**- గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తా..**

**- పద్మనాభస్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తా...**

**- నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్.**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** తాను పుట్టిన స్వగ్రామం పాత నుస్తులాపూర్ తో పాటుగా ఇందిరానగర్, రామక్రిష్ణ కాలనీ గ్రామాలకు తనవంతుగా సహకారం అందిస్తూ, అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్ తెలిపారు. తన సతీమణి చైల్డ్ రైట్స్ కమీషన్ మెంబర్ అపర్ణ తో కలిసి నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామం రామకృష్ణకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని అనంతపద్మనాభస్వామి ఆలయ స్థలాన్ని,అసంపూర్తిగా ఉన్న ఆలయ నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేత, స్థానిక నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గంతోపాటు గ్రామస్తులందరూ సహకారం అందించాలని కోరారు. రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఆలయ స్థలంలో అనంతపద్మనాభ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులందరితోపాటు తాను కూడా దాతల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఆలయ స్థలానికి సంబంధించిన అన్నీ పత్రాలను ఎండోమెంట్ ఆఫీసులో సమర్పించి అనుమతులు తీసుకుని పనులు ప్రారంబించేందుకు ఏర్పాట్లు చేసుకుందామని గ్రామస్తులతో పేర్కొన్నారు. తిరువనంతపురంలో మాదిరిగా ఆలయ నిర్మాణం చేపడితే భాగుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విలువైన ఆలయ స్థలం అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. తాను నుస్తులాపూర్, రామకృష్ణకాలనీ గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకారం అందిస్తానని సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. గ్రామాల్లో ఇంటింటా సోలార్ పవర్, ఇంకుడు గుంతలు, వర్మీకంపోస్టు ఎరువుల తయారీకి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్వేత-ప్రణీత్ రెడ్డి తోపాటు వార్డు సభ్యులను ఎస్పీ దంపతులు సన్మానించారు. అనంతరం ఎస్పీ దంపతులను సర్పంచ్, వార్డు సభ్యులు,పలువురు న్యాయవాదులు, గ్రామస్తులు సన్మానించారు. ఆయన వెంట సర్పంచ్ తోపాటు మాజీ సర్పంచ్ లు రావుల రమేష్,గుజ్జుల రవీంధర రెడ్డి,కిన్నెర సారయ్య, నాయకులు సుగుర్తి జగదీశ్వరా చారి, కొమ్మెర మల్లారెడ్డి,దావు సంపత్ రెడ్డి,
రావుల జీవన్,వేల్పుల ఓదయ్య,దావు శ్రీనివాస రెడ్డి,ఎదులాపురం సత్యం,నూనె సురేష్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి,బాలస్వామి,శేఖర్ రెడ్డి, బోళ్ల శంకర్, న్యాయవాదులు గుజ్జ సతీష్,కటకం శ్రవణ్ కుమార్,సిరికొండ శ్రీధర్ రావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పెందోట అనంతచారి, కొండపాక ప్రభాకర్, కర్ణకంటి తిరుపతి, సుగుర్తి బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు. స్వగ్రామ పర్యటన కు వచ్చిన ఎస్పీ ని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## అడగగానే స్పందించిన ఆరో వార్డు మెంబర్



**గంగాధర డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లోని 6వ వార్డు పరిధిలోని పిల్లలు వాలీబాల్ మరియు క్రికెట్ బ్యాటు కావాలని అడుగగానే ముందుకు వచ్చి పిల్లలకు వాలీబాల్,క్రికెట్ బ్యాట్ అందచేసిన 6వ వార్డు సభ్యులు పోరండ్ల వరలక్ష్మి- భూపతి పిల్లలు ఫోన్లు ఎక్కువగా వాడకూడదు ఫోన్ పక్కనపెట్టి కాలి సమయంలో శారీరక శ్రమతో కూడిన క్రీడలు వాలీబాల్ మరియు క్రికెట్ లాంటివి ఆడడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పిల్లలకు తెలియజేశారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

**- మనుస్మృతి దహనం ఒక చారిత్రక ఘట్టం**

**- గ్రంథమైనా, ఆచారమైనా మానవ గౌరవాన్ని హరించితే ప్రశ్నించబడాల్సిందే**

**- సమానత్వానికి దారి చూపిన చారిత్రక ఘట్టం 1927, డిసెంబర్ 25**

**- భారత సామాజిక సంస్కరణలో ఓ స్వర్ణ అధ్యాయం**

**- అంబేద్కర్ ఆశయసాధకులు, బహుజన కులాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు గుంతేటి వీరభద్రం, దళితరత్న, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏ గ్రంథమైనా, ఏ ఆచారమైనా మానవ గౌరవాన్ని హరించితే ప్రశ్నించబడాల్సిందే, దానిని దహనం చేయాల్సిందేనని 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో అణగారిన వర్గాలపై వివక్షను సమర్థిస్తున్న భావజాలానికి వ్యతిరేకంగా, భారత సమాజాన్ని సమానత్వం వైపు నడిపించే సంకల్పంతోనే మనుస్మృతి దహనం ఒక చారిత్రక ఘట్టం అని అంబేద్కర్ ఆశయసాధకులు బహుజన కులాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు గుంతేటి వీరభద్రం, దళితరత్న, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ లు అన్నారు. గురువారం ఖమ్మం నగరం అంబేద్కర్ సర్కిల్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ బహుజన కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అణగారిన వర్గాలపై వివక్షను సమర్థిస్తున్న భావజాలానికి వ్యతిరేకంగా మనుస్మృతిలను తగలబెట్టిన రోజుగా ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా అంబేద్కర్ ఆశయసాధకులు బహుజన కులాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు గుంతేటి వీరభద్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దళితరత్న, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా మనుస్మృతిలను తగలబెట్టిన రోజును గుర్తుచేసుకోవడం, అంబేద్కర్ హిస్టులుగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఖమ్మం నగరంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా దళితులను అంటరానితనం, అస్పృశ్యత చూపించే మనువాదులకు చెంపపెట్టు లాంటిది అన్నారు. మనువాదులకు తెలిసేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారికి గుణపాఠం అవుతుందన్నారు. సామాజిక సమానత్వం, మానవ గౌరవం, న్యాయం కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో మనుస్మృతి దహనం ఒక ప్రతీకాత్మక, ధైర్యవంతమైన చర్యగా జరిగింది. ఈ కార్యక్రమం మహాద్ సత్యాగ్రహం సందర్భంగా నిర్వహించబడింది. అణగారిన వర్గాలపై వివక్షను సమర్థిస్తున్న భావజాలానికి వ్యతిరేకంగా, భారత సమాజాన్ని సమానత్వం వైపు నడిపించే సంకల్పంతో ఈ చారిత్రక నిరసన చేపట్టారని అంబేద్కర్ స్పష్టంగా చెప్పారు. ఏ గ్రంథమైనా, ఏ ఆచారమైనా మానవ గౌరవాన్ని హరించితే అది ప్రశ్నించబడాల్సిందే అని అన్నారు. ఈ సంఘటన భారతదేశంలో సామాజిక చైతన్యాన్ని మేల్కొలిపింది. దళిత ఉద్యమానికి కొత్త దిశను చూపింది. తరువాత రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ విలువలకు పునాది వేసింది. 1927 డిసెంబర్ 25న జరిగిన ఈ ఘటన కేవలం ఒక నిరసన మాత్రమే కాదు, సమానత్వానికి ఇచ్చిన ఆశా జ్యోతి అన్నారు. జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోత్ భద్రు నాయక్, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికల లత, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకరికంటి సంజీవ రావు, కొట్టే సుధాకర్, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు జర్రిపోతుల నరేష్, అంబేద్కర్ సంక్షేమ నాయకులు రాములు, మహాత్మ జ్యోతిరావుపూలే ఐడియాలజీ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల సమ్మయ్య, మహాత్మ జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ జిల్లా కార్యదర్శి మల్లెల లక్ష్మణ్ పతి, మధు, అశోక్, వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**మల్లంపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** భారత రత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి 101వ జయంతిని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల కన్వీనర్ శ్రీ బైకాని మహేందర్ నాయకత్వంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వాజ్‌పేయి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాజ్‌పేయి గారు దేశ రాజకీయ చరిత్రలో అజరామరుడైన నాయకుడిగా నిలిచారని, రాజకీయాల్లో విలువలు, నైతికతకు ప్రతీకగా గుర్తింపును సంపాదించుకున్నారని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. దేశ ప్రగతి, సుపరిపాలన, ప్రజాస్వామ్య పరిరక్షణ, జాతీయ ఐక్యత వంటి అంశాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రధానమంత్రిగా వాజ్‌పేయి గారు చేపట్టిన స్వర్ణ చతుర్భుజ రహదారి ప్రాజెక్టు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, దేశ భద్రతకు సంబంధించిన కీలక నిర్ణయాలు దేశ అభివృద్ధికి మైలురాళ్లుగా నిలిచాయని నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా అణు పరీక్షల ద్వారా దేశ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనత వాజ్‌పేయి గారికే దక్కుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా రాజకీయ ప్రత్యర్థులను కూడా గౌరవించే ప్రజాస్వామ్య విలువలను ఆయన జీవితాంతం పాటించారని, కవిగా, వక్తగా, పార్లమెంటేరియన్‌గా ఆయన ప్రతిభ అపూర్వమని కొనియాడారు. వాజ్‌పేయి గారి నాయకత్వం, దేశభక్తి, దూరదృష్టి నేటి యువతకు,
రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకటేశ్వర్లు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్, ములుగు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బండి బాబు, పోతరాజు రమేష్, గొట్టిముక్కల నరేష్ శర్మ, ఎండిగా రాజు, కందునూరి కార్తీక్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారు వాజ్‌పేయి గారి సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. కార్యక్రమం చివరలో దేశ సమగ్రాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా వాజ్‌పేయి గారు చూపిన మార్గాన్ని అనుసరించి ముందుకు సాగుతామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

## బిషప్ హౌస్‌లో ఘనంగా క్రిస్మస్ సంబరం

• సామాజిక సామరస్యానికి విందు వేదిక !



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :**
ప్రేమ, కరుణల ప్రతిరూపం ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని కరుణగిరి బిషప్ హౌస్ గురువారం రాత్రి ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలు, తేనీటి విందు సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. బిషప్, ఇతర క్రైస్తవ మత పెద్దలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి పండుగ సంబరాలను పంచుకున్నారు. అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. లోక రక్షకుడైన క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వమానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తరపున క్రైస్తవ సోదరులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. **సందడిగా బిషప్ హౌస్** విద్యుత్ దీపాల అలంకరణలు, క్రిస్మస్ కేరల్స్ మధ్య బిషప్ హౌస్ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ తేనేటి విందులో పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు పాల్గొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పరస్పర ఆలింగనాలతో, చిరునవ్వులతో సాగిన ఈ వేడుక కరుణగిరిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## రంగాపూర్ కల్వరి టెంపుల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...









**హుజురాబాద్,డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** రంగాపూర్ గ్రామ పరిధిలోని కల్వరి టెంపుల్ చర్చిలో రెవరెండ్ డాక్టర్ పి.ఆర్. నెల్సన్ గారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుండే క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో, నూతన వస్త్రాలు ధరించి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు, యువత ప్రదర్శించిన స్కిట్స్ మరియు క్రీస్తు జనన నాటికలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకలకు రాంపూర్ సర్పంచ్ ముశం సంగీత గణేష్, రంగాపూర్ సర్పంచ్ కుంట అరుణ తిరుపతిరెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. క్రిస్మస్ పండుగను చర్చిలో జరుపుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, బైబిల్ ప్రవచనాలు మనిషి సత్ప్రవర్తనకు ఎంతో తోడ్పడతాయని సర్పంచ్‌లు కొనియాడారు. అనంతరం చర్చి ఫాదర్ నెల్సన్ మాట్లాడుతూ.. క్రైస్తవ్యం అనేది ఒక మతం కాదని, అది ఒక చక్కని మార్గమని, బైబిల్ ఒక మహా జ్ఞాన గ్రంథమని పేర్కొన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా బొడ్డు రాజరత్నం-కమల కుటుంబం తరపున 15 మంది పేద విధవరాళ్లకు సర్పంచ్‌ల చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఇదే వేదికపై వార్డ్ మెంబర్‌గా ఎన్నికైన సంఘ సభ్యురాలు బండ మాధవి రమేష్‌ను, అలాగే సమాజానికి మంచి సేవలు అందిస్తున్న ఫాదర్ నెల్సన్-సుదిన దంపతులను గ్రామ ప్రజలు, సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం అతిథులందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ చర్చి కమిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు.

## మండల కేంద్రంలో అటల్ బీహార్ వాజ్పేయి జయంతి వేడుకలు

• మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్





**చిట్యాల, డిసెంబర్ 25 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి గారి 101వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి గారి జీవితం యువతకు మార్గదర్శకమని, దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు రాజకీయాల్లో విలువలు, నిజాయితీ, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహానేత వాజ్పేయి అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నర్సయ్య.మండల మొగిలి గజనాల రవీందర్.ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య గుండసురేష్ అశోక్ చారి రాయిని శ్రీనివాస్ చింతల రాజేందర్ కత్తుల ఐలయ్య అనుప మహేష్ వార్డు సభ్యులు మైదం శ్రావ్య ,శ్రీకాంత్,వేల్పుల లక్ష్మీ ,బాబు కేంసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ కండక్టర్ పై దాడి

**గంగాధర డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం బూరుగుపల్లి లో ఈరోజు సాయంత్రం 6 :30గంటల సమయంలో కరీంనగర్ 2 డిపోకి చెందిన TG 02 UB 7794 అనే నెంబర్ గల RTC పల్లెవెలుగు బస్సు బూరుగుపల్లి నుండి కరీంనగర్ కి వెళ్తుండగా బూరుగుపల్లి లో ఎక్కిన ప్రయాణికుడు అవునూరి భాస్కర్ r/o హన్మజీపేట గ్రామం , వేములవాడ మండలానికి చెందిన వ్యక్తి అతిగా మద్యం సేవించి బస్ లో న్యూసెన్స్ చేస్తుంటే ఎందుకు ఇలా చేస్తున్నావు అని బస్ కండక్టర్ వడ్డేపల్లి సతీష్ కుమార్ అడిగినందుకు అతనిని బూతులు తిడుతూ అతనిపై దాడిచేసి కొట్టాడని బస్ కండక్టర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర SI వంశీకృష్ణ తెలిపారు.

## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన జైలు తప్పదు

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ,డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగుర వేసేందుకు సిద్ధ మవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది, ఇది చట్ట విరుద్ధమని, ఈ చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగానే టాస్క్ ఫోర్స్ పోలీసులు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమార్ పల్లి ప్రాంతం ఆనంద్ అనే వ్యక్తి ఇంటి పై దాడి చేసి సూమారు 2లక్షల 3వేల రూపాయల చైనా మాంజాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# కెసిఆర్‌పై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగకుతున్నారు...

- ముఖ్యమంత్రి భాషను ఇప్పటికే ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- రేవంత్ రెడ్డి అధికారంలో ఉండేది మూడేండ్లే
- కెసిఆర్ ప్రాణత్యాగానికి వెనుకాడక రాష్ట్రాన్ని తెచ్చిన నేత
- రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలు ఊసే లేదు
- శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి



**హన్మకొండ,డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** కెసిఆర్ పై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగకుతున్నారని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడుతూ తను రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్‌ను రానివ్వను అని అంటున్న రేవంత్ రెడ్డి మీరు రాజకీయాల్లో, అధికారంలో ఉండేది ఈ మూడేళ్లే అన్న సత్యాన్ని గ్రహించాలి అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడే భాషను ప్రజలు ఇప్పటికే ఈసడించుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పరాన్నజీవి అయితే కేసీఆర్ స్వయం ప్రకాశమైన నాయకుడు తెల్లారి లేస్తే కేసీఆర్ ఆనవాళు చెరిపేస్తామనే మీ ఎజెండా ద్వేషమే తప్ప అభివృద్ధి కాదని మరోసారి రుజువైంది అన్నారు. కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పోరాట యోధుడు.సాధించిన రాష్ట్రాన్ని కేవలం పదేళ్లలోనే దేశంలోనే నెంబర్-1 రాష్ట్రంగా నిలిపిన గొప్ప పాలనాదక్షుడు అని కొనియాడారు. రెండో ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి గత సర్కారు చేసిన అనేక కార్యక్రమాలను తప్పుపడుతూ కక్ష సాధింపు చర్యలు చేపట్టే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హితవు పలికారు. రెండేళ్లుగా గమనించిన కేసీఆర్ ఇటీవల ఒక్క ప్రెస్‌మీట్‌లోనే మీ అసమర్థ, అవినీతి, దిశ దశ లేని పాలనను ఎండగట్టారు. దానితో మీ వెన్నులో వణుకు పుట్టి భవిష్యత్తులో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ అసమర్థ పాలనను ఎండగడితే ప్రజలు తిరగబడతారనే భయం ప్రారంభమైందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బజారు భాషను వదిలి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తున్నాం అన్నారు. జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల సదానందం, కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, శోభన్, నయీముద్దీన్, రామ్మూర్తి, బుద్దె వెంకన్న, వినీల్ రావు, మూటిక రాజు యాదవ్, గంద్రకోట రాకేష్ యాదవ్, చాగంటి రమేష్, సంపతి రఘు, దేవమ్మ, జేకే , మునుకుంట్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిట్టు (చరిత్) ఆత్మ శాంతి కై క్రొవ్వొత్తులతో ర్యాలీ



**హన్మకొండ,డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన దుర్ఘటన లో మృతి చెందిన దేవన్న పేట ముద్దు బిడ్డ పంజాల చరిత్ (బిట్టు) కు గురువారం మూడవ రోజు కాగా అతని ఆత్మకు శాంతి చేకూరాలని అతని స్నేహితులు, పలు కాలనీ ప్రజలు స్థానికులు గురువారం సాయంత్రం పెద్ద సంఖ్యలో క్రొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బిట్టు అమర హై... అని నినాదాలు చేసుకుంటూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కడియం, నాయిని, నాగరాజు...

**హన్మకొండ,డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** దర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సతీ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం పాస్టర్ సంగాల పాల్సన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..క్రైస్తవ సోదరులకు హృదయ పూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అనేది ఒక గొప్ప పండుగ దినమని, ఇది



ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలను గుర్తు చేసే పర్వదినమని అన్నారు. క్రైస్తవం అనేది కేవలం ఒక మతం మాత్రమే కాదని, మానవత్వం, సేవ, ప్రేమలను బోధించే ఒక జీవన విధానాన్ని నేర్పే మార్గం అని పేర్కొన్నారు. కొన్ని పండుగలు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతాయని, కానీ క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు పండుగగా జరుపుకుంటున్నాయంటే ఆయన సందేశం ఎంత విశాలమైందో అర్థమవు తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ దయాగుణం, శాంతి, ప్రేమలను విస్తరింప జేస్తూ, తోటి వారితో కలిసి సఖ్యత తో జీవించాలని, సమాజం లో ఐక్యతను బలోపేతం చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు నిచ్చారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

● గ్రామసభల ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రీ సర్వే చేసిన గ్రామాల్లో వచ్చే జనవరి 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభల్లో పాత భూ హక్కు పత్రాల స్థానంలో రైతులకు రాజ ముద్ర తో ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటన లో తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్దేశించిన రోజున రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులు పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామ సభల తేదీల గురించి రెవెన్యూ అధికారులు ముందుగానే తెలియచేస్తారని, ఆ రోజున రైతులు గ్రామ సభలకు హాజరై కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ట

**అమరావతి డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** 101వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి లో ఆయన భారీ విగ్రహాన్ని అత్యంత ఘనంగా ఆవిష్కరించారు ఈ విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన ముఖ్య విశేషాలు ఇవే **అమరావతిలో తొలి విగ్రహం** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయబడిన మొట్టమొదటి విగ్రహం వాజ్‌పేయిదే కావడం విశేషం. ఇది రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం వద్ద సీడ్ యాక్సిస్ రోడ్డుకు ఆనుకుని ఏర్పాటు చేయబడింది. విగ్రహం మరియు స్మృతి వనం **విగ్రహం:** 14 అడుగుల ఎత్తు ఉన్న భారీ కాంస్య విగ్రహాన్ని ఇక్కడ ప్రతిష్టించారు. అటల్ స్మృతి వనం విగ్రహం చుట్టూ సుమారు 2.5 ఎకరాల విస్తీర్ణంలో 'అటల్ స్మృతి వనం' పేరుతో ఒక అందమైన పార్కును అభివృద్ధి చేశారు. ఇందులో వాజ్‌పేయి జీవిత చరిత్ర, ఆయన ఆశయాలను వివరించే మ్యూజియం తరహా ఏర్పాట్లు కూడా ఉన్నాయి. **ఆవిష్కరించిన ప్రముఖులు** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కలిసి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, పలువురు మంత్రులు మరియు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు **సుపరిపాలన యాత్ర ముగింపు** బీజేపీ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సాగిన "అటల్-మోదీ సుపరిపాలన యాత్ర" ఈ విగ్రహ ఆవిష్కరణ మరియు బహిరంగ సభతో ముగిసింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలోనూ వాజ్‌పేయి విగ్రహాల ను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఈ యాత్రను నిర్వహించారు. **ప్రాముఖ్యత** వాజ్‌పేయి హయాం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారులు మరియు గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకుంటూ, ఆయనను సుపరిపాలనకు చిహ్నంగా భావిస్తూ ఈ గౌరవాన్ని కల్పించారు.

# మన సనాతన ధర్మానికి గండిపడకముందే హిందువులారా మేలుకోండి





## ఘన విజయం సాధించిన హిందూ సమ్మేళనం

## ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు

**గాలివీడు డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ సనాతన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని, హిందువులంతా ఐక్యతతో ఉండి సనాతన హైందవ ధర్మ పరిరక్షణకు కట్టుబడి నిలవాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవహ వేణుగోపాల్ నాయుడు పిలుపునిచ్చారు. గాలివీడు పట్టణంలో గురువారం హిందూ సమ్మేళన సమితి కన్వీనర్ గొట్లమిట్ట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాలివీటి గంగమ్మ ఆలయం నుండీ ప్రారంభమైన శోభాయాత్ర బస్టాండ్, హైస్కూల్, గేటు కూడలి మీదుగా మానవహారాలు జైశ్రీరామ్ అనే నినాదాలు నడుమ, రామాలయం వద్దకు చేరుకుని అక్కడ జరిగిన బహిరంగ సభలో హిందూ సోదరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, సత్యం స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి, సమాజంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధార్మిక కోణంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భవిష్యత్ కార్యక్రమాల ద్వారా హిందూ ఐక్యతను, ఉనికిని మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారతదేశానికి సర్వ మానవ సౌభ్రాతత్వాన్ని ప్రపంచానికి అందించే శక్తి ఉందని, దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వక్తలు ప్రసంగించారు. భారతీయ ధర్మం ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సమ్మేళనం కేవలం ఒక వేడుకలా కాకుండా, గాలివీడు ప్రజలందరిలో ఒక గొప్ప ప్రేరణను మరియు ఐక్యతను నింపింది. మన పూర్వీకులు మనకు అందించిన సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందనే సత్యాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ధర్మ రక్షణే దేశ రక్షణ అని భావించి, మన సంస్కృతిని మరియు సాంప్రదాయాలను భావితరాలకు అందించడంలో మనమందరం ఏకం కావాలని ఈ వేదిక సాక్షిగా నిరూపితమైంది. సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని ప్రచారం చేయడం మరియు హిందూ సమాజంలో చైతన్యాన్ని తీసుకురావడం ప్రస్తుత కాలంలో ఎంతో అవసరం. గాలివీడులో జరిగిన ఈ కార్యక్రమ స్ఫూర్తిని ఇలాగే కొనసాగిస్తూ, ప్రతి గ్రామంలోనూ ఇలాంటి హిందూ సమ్మేళనాలను తరచుగా నిర్వహించాలి. గ్రామీణ స్థాయి నుండి ప్రజలను చైతన్యపరచడం ద్వారానే మన ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుంది. ఇటువంటి కార్యక్రమాలు మారుమూల పల్లెల్లో కూడా ప్రజల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా, మన ధార్మిక విలువలను శక్తివంతం చేస్తాయి. కాబట్టి మనమందరం కలిసికట్టుగా ముందడుగు వేస్తూ, ప్రతి గ్రామంలోనూ ధర్మ ప్రచారాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, శాంతి మంత్రంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి భోజన వసతి కల్పించారు.

# మహిళల రక్షణే లక్ష్యంగా కొనసాగుతున్న పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్

● గ్రామాలు కాలనీల్లో మహిళా భద్రతపై విస్తృత అవగాహన

**కడప డిసెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, "మహిళా భద్రత స్పెషల్ డ్రైవ్ మాసం"లో భాగంగా వై.ఎస్.ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు, పట్టణ ప్రాంతాల్లో పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం పోలీస్ అధికారులు ప్రత్యక్షంగా గ్రామాలు, కాలనీలను సందర్శించి మహిళలు, యువతులు, బాలికలతో ముఖాముఖీగా మాట్లాడి వారి భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ, గౌరవం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన భారత న్యాయ సంహిత లోని ముఖ్యమైన చట్టాలు, శిక్షల వివరాలు, వాటి ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీస్ సహాయం తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎదురయ్యే ప్రమాదాలను అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా సైబర్ సెల్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు లేదా సైబర్ మోసాల సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు: డయల్ -112 అత్యవసర పోలీస్ సహాయం 1091 మహిళలపై వేధింపులు 181 గృహ హింస, మహిళా సహాయం 1098 చైల్డ్ లైన్ (పిల్లల రక్షణ) 1930 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నంబర్ సైబర్ మిత్ర సైబర్ అవగాహన, సహాయం మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసర మని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.




# ‘ది రాజాసాబ్’ నుంచి క్రిస్మస్ కానుక.. మూడో సాంగ్ ప్రోమో

రెబల్‌స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లెటెస్ట్ చిత్రం ‘ది రాజాసాబ్’. హారర్, కామెడిగా ఈ సినిమా రూపొందింది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి చాలానే అప్‌డేట్స్ వచ్చాయి. అవన్నీ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో పెంచేశాయి. తాజాగా ఈ సినిమా నుంచ మరో అప్‌డేట్ వచ్చింది. క్రిస్మస్ కానుకగా.. ‘రాజే.. యువరాజే’ అంటూ సాగే మెలోడి పాట ప్రోమోని చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలలాగానే ఈ పాట కూడా వెంటనే ఆకట్టుకుంటుంది. అయితే పూర్తి పాటని ఎప్పుడు విడుదల చేస్తారో ప్రకటించలేదు. ఇక ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, మాళవిక మోహన్‌లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. మారుతి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. తమన్ సంగీతం అందించాడు. సంక్రాంతి కానుకగా ఈ సినిమా 2026, జనవరి 9న విడుదల కానుంది.

# అందరి కళ్ళు ఆమెపైనే!

హీరోల సంగతి కాస్త పక్కన పెడితే.. హీరోయిన్లు ఉన్నట్టుండి బరువు పెరుగుతారు. మరొకసారి బక్క చిక్కిపోయి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. అయితే హీరోయిన్లు అందరూ ఇలాగే ఉంటారా అంటే కాదనే చెప్పాలి. కొంతమంది హీరోయిన్స్ మాత్రం తమ శరీరంలో జరిగే అనూహ్య మార్పుల కారణంగా ఉన్నట్టుండి బరువు పెరిగిపోయి అందరిని ఆశ్చర్య పరుస్తారు. ఆ తర్వాత సన్నబడి ఆ కొత్త లుక్కుతో మరోసారి ఆశ్చర్యపరుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అలాంటి వారి జాబితాలోకి ప్రముఖ హీరోయిన్ నివేదా థామస్ కూడా వచ్చి చేరింది. ఒకప్పుడు తన అందంతో నటనతో అందరినీ ఆశ్చర్యపరిచిన ఈమె సడన్ గా 35 చిన్నకథ కాదు అనే సినిమాలో గుర్తుపట్టలేనంతగా.. తల్లి పాత్రలో కనిపించి అందరిని ఆశ్చర్యపరిచింది. బరువు పెరిగిపోయి విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. అలాంటి ఈమె ఇప్పుడు మళ్లీ తన గ్లామర్ టచ్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. స్లీవ్ లెస్ చుడీదార్ ధరించిన ఈమె తన అందంతో కాస్త బరువు తగ్గి స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. ఒక తాజాగా నివేదా థామస్ షేర్ చేసిన ఆ ఫోటోలు అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా పిక్ అప్ ది డే అని అవమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. అలా తన అందంతో మరోసారి వార్తల్లో నిలిచింది నివేదా థామస్. నివేదా థామస్ సినిమాల విషయానికొస్తే.. చివరిగా 35 చిన్న కథ కాదు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు ప్రకటించకపోయినా ఇలా తన లుక్కుతో హాట్ టాపిక్ గా మారింది. 1994 నవంబర్ 2న మద్రాసులో జన్మించిన ఈమె ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్తి చేసింది. పేరుకే తమిళ నటి అయినప్పటికీ ఏకంగా ఆరు భాషలను అనర్గళంగా మాట్లాడగలదు. అలా మలయాళం, తమిళ్ ఫ్రెంచ్, హిందీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించింది. సన్ టీవీలో ప్రసారమైన ప్రముఖ తమిళ సీరియల్ మై డియర్ భూతం లో నటించి బాలనటిగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈమె ఆ తర్వాత నటిగా తన కెరియర్ ను ఆరంభించింది. అలా 2008లో మొదలైన ఈమె నటన ప్రస్థానం 2016 వరకు తమిళ్, మలయాళం చిత్రాలలో నటించింది. ఇక 2017లో తొలిసారి నిన్ను కోరి అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన నివేదా థామస్.. ఆ తర్వాత జై లవకుశ సినిమాలో కూడా నటించింది. ఇక 118, బ్రోచేవారెవరురా, జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ , వకీల్ సాబ్ వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరించింది. ఇక సినిమాలే కాకుండా వెబ్ సిరీస్లలో కూడా నటించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు.. అందరి కళ్ళు ఈమె పైనే అంటూ కూడా కామెంట్లు చేస్తున్నారు.



# ‘నారి నారి నడుమ మురారి’ షూటింగ్ పూర్తి



చార్మింగ్ స్టార్ శర్వా నటిస్తున్న పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారి. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవ్వులు, భావోద్వేగాలు, ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామా కలయికలో పర్ఫెక్ట్ ఫెస్టివల్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. ఇటీవలే రిలీజ్ చేసిన టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా జనవరి 14వ తేదీన సాయంత్రం 5:49 గంటలకు ఫస్ట్ షోతో థియేటర్లలో విడుదల కానుంది.

# ‘జైలర్ 2’లో షారుక్ ఖాన్..

## ఆకాశాన్నంటుతున్న అంచనాలు!



సూపర్‌స్టార్ రజనీకాంత్ కెరీర్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన చిత్రం ‘జైలర్’. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. ఆ విజయంతోనే ఇప్పుడు తెరకెక్కుతున్న ‘జైలర్ 2’పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ‘జైలర్’ మొదటి భాగంలో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్ వంటి అగ్ర నటులు అతిథి పాత్రల్లో మెరిసి అభిమానులను అలరించారు. అదే ట్రెండ్‌ను కొనసాగిస్తూ, ‘జైలర్ 2’ను మరింత భారీగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి చేసిన వ్యాఖ్యలు ఈ హైప్‌ను మరింత రెట్టింపు చేశాయి. మిథున్ చక్రవర్తి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ సీక్వెల్‌లో షారుక్ ఖాన్, మోహన్‌లాల్, రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్ కీలక అతిథి పాత్రల్లో కనిపించనున్నారని వెల్లడించారు. ముఖ్యంగా షారుక్ ఖాన్ పేరు అధికారికంగా వినిపించడంతో, అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు.ఈ సీక్వెల్‌లో తన పాత్ర గురించి ఇప్పటికే శివరాజ్‌కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్ట్ 1 ఎక్కడ ముగిసిందో, అక్కడి నుంచే పార్ట్ 2 ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. తన పాత్రకు ఈసారి ఎక్కువ స్క్రీన్ టైమ్ ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే కొంత షూటింగ్‌లో పాల్గొన్నానని, జనవరిలో మిగతా భాగం పూర్తి చేస్తానని తెలిపారు.‘జైలర్’లో రజనీకాంత్‌ను పవర్‌ఫుల్‌గా చూపించిన విధానం, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, స్టైలిష్ ప్రెజెంటేషన్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అదే స్టైల్‌ను మరింత అప్‌గ్రేడ్ చేసి, ‘జైలర్ 2’ను మరింత గ్రాండ్‌గా తీర్చిదిద్దుతున్నారని సినీ వర్గాల సమాచారం. మరోవైపు, 2026 జూన్ 12న ‘జైలర్ 2’ను విడుదల చేయాలని చిత్ర యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రమోషన్లతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



# హాట్ బాంబ్ పేల్చిన ప్రగ్యా జైస్వాల్..

ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు ఎక్కువగా తోటి నటీనటుల బర్తడే పార్టీలకు , పెళ్లిళ్లకు, ఇతర ఈవెంట్లకు హాజరవుతూ ఆ ఈవెంట్లలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అక్కడ తమ దుస్తులతోనే కాదు తమ అందాలతో కూడా అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఆ ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఒక బర్తడే పార్టీలో సందడి చేసిన బాలయ్య బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ ఊహించని రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అటు సెలబ్రిటీలను కూడా తన అందంతో మెస్మరైజ్ చేసింది. %అసలు విషయంలోకి వెళ్తే.. రకుల్ ప్రీత్ సింగ్ భర్త ప్రముఖ నిర్మాత, నటుడు అయినా జాకీభగ్నాని పుట్టినరోజు వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పలువురు సెలబ్రిటీలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు జాకీ భగ్నానీ.అలా బర్తడే వేడుకకు హాజరైన ప్రగ్యా జైస్వాల్ తన అందంతో అందరిని ఒక్కసారిగా మెస్మరైజ్ చేసింది. పింక్ కలర్ మినీ షాట్ ధరించిన ఈమె.. పాపారాజీల ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఈమె అందాలను చూసిన అభిమానులు ప్రగ్యా అందాలతో హాట్ బాంబు పేల్చింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే తన గ్లామర్ తోనే అందర్నీ కట్టి పడేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. 2014లో తమిళ్ చిత్రం విరాట్టు ద్వారా నటన రంగంలోకి అడుగు పెట్టిన ఈమె.. ఆ తర్వాత 2015లో తెలుగు పీరియాడికల్ డ్రామా కంచె సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుంది.. మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన ఈ సినిమాకి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఇందులో ప్రగ్య కట్టు బొట్టుతో అందరి దృష్టిని విపరీతంగా ఆకట్టుకుంది. ఇందులో అత్యుత్తమ నటన కనబరిచినందుకు గాను ఉత్తమ నూతన నటి విభాగంలో గద్దర్ అవార్డును దక్కించుకుంది. అలాగే సౌత్ ఫిలింఫేర్ అవార్డు కూడా లభించింది. తెలుగులో మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అటు హిందీ రంగ ప్రవేశం చేసింది. అక్కడ టిటూ ఎంబీఏ అనే సినిమాతో బాలీవుడ్ రంగ ప్రవేశం చేసింది. తెలుగులో నక్షత్రం , ఆచారి అమెరికా యాత్ర వంటి చిత్రాలలో నటించినా పెద్దగా గుర్తింపు రాలేదు.

# ‘హైలెస్సో’లో వడ్డీ కాంతమ్మగా..

సుడిగాలి సుధీర్‌గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి అద్భుతమైన స్పందన వస్తోంది. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. బుధవారం అక్షరగౌడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ వడ్డీ కాంతమ్మగా ఆమె ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వడ్డీ కాంతమ్మ గెటప్ లో అక్షరగౌడ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

